# అభ్యుదయ మార్గాన్ని దర్శింపజేసే వారే గురువు. : జిల్లా ఉద్యాన శాఖ అధికారి రత్నాల

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానమనే వెలుగును ప్రసాదించే శక్తి ఒక్క గురువులకు మాత్రమే ఉందని శ్రీకాకుళం జిల్లా ఉద్యానవన శాఖ సహాయ సంచాలకులు రత్నాల వెంకట వరప్రసాద్ అన్నారు. సోమవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రత్నాల వెంకట వరప్రసాద్ మాట్లాడుతూ హైందవ సంస్కృతిలో గురువుకు ప్రత్యేక స్థానం ఉందని ఉన్నత మైన గురువు విద్యాభ్యాసం ద్వారా హితోపదేశం చేయడమేకాక అభ్యుదయ మార్గాన్ని నిర్దేశిస్తారని కొనియాడారు. గురుపౌర్ణమి రోజున గురువుతో పాటు వేదవ్యాసుని పూజిస్తారని ఇట్లాంటి పవిత్రమైన రోజు స్టార్ వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు, సామాజికవేత్త జి.ఇందిరాప్రసాద్ జన్మించిన రోజు కావటం ఎంతో గర్వంగా ఉందన్నారు. జ్ఞాన జ్యోతిని వెలిగించి ప్రగతి పథంలో నడిపించే గురువులకు ఈ సందర్భంగా వాకర్స్ ప్రతినిధులు స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు శాసపు జోగినాయుడు సారథ్యంలో ఘనంగా సత్కరించారు. మానవతా దృక్పథంతో సామాజిక మార్పు కోసం పరితపించే ఇందిరా ప్రసాద్ నిస్వార్థ సేవకులని వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్లు కూన వెంకట రమణ మూర్తి,పి.జి.గుప్తలు అన్నారు. గురువు శిష్య బంధానికి సరైన నిర్వచనం ఇందిరాప్రసాద్ అని స్టార్ వాకర్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు బి.వి.రవి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ వాకర్స్ గా ఎంపికైన బొడ్డేపల్లి ప్రసాదరావు, జి.లక్ష్మీ,గోలీ ఉమా మహేశ్వర రావు, బి.దేవీప్రసాద్, పట్నాన రామారావు,రమ్యకృష్ణ లను ఇందిరాప్రసాద్ చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ జి.నారాయణ రావు, గోలీ సంతోష్, ఎస్.సంజీవ రావు, కె.వి.డి.నాగేశ్వర రావు, ఎస్.వేణు గోపాల్, బి.దేవీ ప్రసాద్, ఎం.మల్లిబాబు, గుడ్ల సత్య నారాయణ, జామి రాధాకృష్ణ, మోహన్, నల్లబాటి కృష్ణమూర్తి, చదువుల బసవరాజు, అంకడాల తవిటన్న తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6వ తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో నిరుద్యోగ యువత పాల్గొని విజయవంతం చేయాలని అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి. కొన్న. శ్రీనివాసరావు లు తెలిపారు. సోమవారం కామ్రేడ్ ఎన్ఆర్ దాసరి నాగభూషణరావు భవనంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఆర్.బి.కె కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలని, గ్రూప్ 1, 2 పోస్టులు భర్తీ చేయాలని, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 50 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి చర్యలు తీసుకుని ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని, ఎస్ఐ, కానిస్టేబుల్ రిలీఫ్ పరీక్షల్లో అర్హత పొందిన అభ్యర్థులకు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని, అలాగే పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ, మెటీరియల్ అందించాలనీ, ఉద్యోగాలు ఇవ్వలేని పక్షంలో ప్రతి నిరుద్యోగి కి నిరుద్యోగ భృతి నెలకు 10వేలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు జి. కర్ణ వీరుడు ఎ. రాము, పాల్గొన్నారు.

## ఆదిత్యుని దర్శించుకున్న సమాచార శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు

విశాలాంధ్ర - అరసవల్లి : కలియుగ ప్రత్యక్షదైవం, ఆరోగ్య ప్రదాత అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని సమాచార శాఖ, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి. మణిరామ్ కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు స్వాగతం పలికారు. తదుపరి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం స్వామి వారి చిత్రపటాన్ని ఆలయ కార్యాలయ సుపరెంటెండెంట్ ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ అధికారులు సిబ్బంది ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ త్రాగునీరు కల్పనే ధ్యేయం

### ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - పొందూరు : నియోజక వర్గంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకే జలజీవన్ పథకం అమలు యొక్క ఉద్దేశ్య మని ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. సోమ వారం పొందూరు మండలం లైదాం మరియు కొల్లిపెట గ్రామంలో సుమారు 82 లక్షల అంచనాలతో జల జీవన్ మిషన్ పథకంలో భాగం గా మంచి నీటి కుళాయిలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్నారని అన్నారు.అదే విధంగా త్రాగునీటి అవసరాన్ని గుర్తించి జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచి నీటి కొళాయి పథకాన్ని ప్రవేశపెట్టి, రాష్ట్రంలో ప్రతి గ్రామంలో త్రాగునీరు అందించాలని లక్ష్యంతో పనిచేస్తున్నారని అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచి నీటి కొళాయి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లొలుగు కాంతారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ బడాన సునీల్, మండల పార్టీ అధ్యక్షుడు పప్పల రమేష్ కుమార్ స్థానిక నాయకులు జమ్మి నాయుడు, మీసాల రామినాయుడు తదితరు వైఎస్ఆర్ పార్టీ సర్పంచ్లు ఎంపీటీసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ద్వారా తొలి రోజే 3.69 లక్షల అర్జీలు పరిష్కారం : చిరంజీవి నాగ్

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : జగనన్న సురక్ష క్యాంపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 14.28 లక్షల కుటుంబాల నివాసం ఉంటే, 1,305 గ్రామ వార్డు సచివాలయాల వద్ద మండల స్థాయి ఆధ్వర్యంలో తొలి రోజు 4,42,840 రకాల అర్జిదారులు వినతలు పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోగా, వాటిల్లో 3,69,373 వినతలు అక్కడికక్కడే పరిష్కరించారని రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ పేర్కొన్నారు. సరుబుజ్జిలి మండలం రొట్ట వలస గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో చిరంజీవి నాగ్ పాల్గొన్నారు. తాసిల్దార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్హత ఉండి పథకాలందని లబ్ధిదారులను గుర్తించి వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కేవిజి సత్య నారాయణ, జడ్పిటిసి సురవరపునాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ లావెటి అనిల్ కుమార్, స్థానిక సర్పంచ్ మరియు జిల్లా బీసీ సెల్ డైరెక్టర్ మూడడ్ల రమణ, సచివాలయాల కోఆర్డినేటర్ రవికాంత్ తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు మండల అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు కన్వీనర్లు పాల్గొన్నారు.

## బొడ్డేపల్లి ఆశయాలను నెరవేర్చాలి

విశాలాంధ్ర - అరసవల్లి : దివంగత ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాల్ ఆశయాలను నెరవేర్చేం దుకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని సభాపతి తమ్మినేని సీతారాం పిలుపునిచ్చారు. సోమ వారం కుశాలపురంలో దివంగత ఎంపీ బొడ్డేపల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బి.ఆర్.ఆర్ శతజ యంతి ఉత్సవా లను ప్రభుత్వపరంగా నిర్వహిస్తున్నామన్నారు. ఎందరో రాజకీయ నాయకులకు దిశా నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి బి.ఆర్.ఆర్అని అన్నారు. జిల్లాను పేదరికం నుంచి అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేం దుకు ఆయన చూపిన బాట నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. అన్నివర్గాలకు న్యాయం జరగాలని ఉద్దేశ్యంతో నీటిపారుదల, విద్య, పారిశ్రామిక, వ్యవసాయ రంగాల అభివృద్ధికి బొడ్డేపల్లి ఎనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ పిరియా విజయ, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి, ఏచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి, శతజయంతి ఉత్సవ కమిటీ సభ్యులు నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో పేదలకు రక్ష

విశాలాంధ్ర - మందస : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం పేదవారికి రక్ష అని ఎంపిపి డొక్కరి దానయ్య అన్నారు. సోమవారం సాబకోట సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి దానయ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి మేలు చేయడమే జగన్మోహనరెడ్డి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అనంతరం ధరఖాస్తులు చేస్తున్న లబ్ధిదారులకు 295 సర్టిఫికేట్లు అంద జేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సవర సంధ్య రాము, నియోజకవర్గ ప్రత్యేకాధికారి డిఆర్‌డిఎ పి.డి విద్యాసాగర్, జెడ్‌పిటిసి చంద్రమ్మ, వైసీపీ మండల అధ్యక్షులు సూర్యారావు, మండల ప్రత్యేకాధికారి లవరాజు, తహశీల్దార్ పాపారావు, ఎంపిడివో తిరుమలరావు, సొర్ర ఢిల్లేశ్వరరావు, దల్లి జానకిరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలం ఆక్రమణ

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలం రాజాం పంచాయతీ ధర్మపురం గ్రామంలో సర్వే నెం.337-1ఎలో సుమారు 15 సెంట్లు విస్తీర్ణం గల మెట్టు భూమిని గ్రామానికి చెందిన పలుకుబడిన వ్యక్తులు ఆక్రమించుకున్నారని గ్రామ స్తులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం వజ్రపుకొత్తూరు తహశీల్దార్ అప్పలస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆక్రమణ విషయమై మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు దృష్టికి తీసుకువెళ్లామని, ఆర్డీవో, కలెక్టర్‌లకు కూడా వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో గోవిందరావు, ఢిల్లీశ్వరరావు, ముకుందం, క్రిష్ణ, సంజీవ్, తులసి, జానికిరావులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికే 'జగనన్న సురక్ష'

విశాలాంధ్ర - ఆమదాలవలస : సమస్యలు పరిష్కారానికి చక్కటి కార్యక్రమం జగనన్న సురక్షా అని తోగరాం సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం అన్నారు. ఆమదాలవలస మండలం నిమ్మతొర్లాడ గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వాణి సీతారాం పాల్గొన్నారు. అర్హత ఉండి సేవలు అందని వారిని గుర్తించి వారికి సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సోమరాజు తేజ, స్థానిక నాయకులు వైస్ ఎంపీపీ సోమరాజు జగన్నాథం మరియు వైఎస్ఆర్ పార్టీ సర్పంచుల ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు, ఎంపీడీవో, ఎమ్మార్వో, అధికారులు,సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## మా నిధులు మాకు ఇవ్వమంటే సర్పంచులని అరెస్టు చేస్తారా...?

- ఈ చర్య అత్యంత దారుణం. తీవ్రంగా ఖండిస్తున్నాం

- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పంచాయతీ ఛాంబర్ అధ్యక్షులు రాష్ట్ర సర్పంచుల సంఘం ఆర్గనైజ్ సెక్రెటరీ పిన్నింటి వెంకట బానోజినాయుడు

విశాలాంధ్ర - రణస్థలం : కేంద్ర ప్రభుత్వం 2019-2022 వ ఆర్థిక సంవత్సరాలకు 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 12918 గ్రామ పంచాయతీలకు పంపిన రూ.8660 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల సంతకం లేకుండా దొంగలించి దారి మళ్లించి తన సొంత పథకాలకు సొంత అవసరాలకు వాడుకున్న నిధులు మరియు 2022-23 ఆర్థిక సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం ద్వారా కేంద్రం పంపిన రూ.2010 కోట్లు మరియు 2023-24 ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రావలసిన రూ.2020 కోట్లు మొత్తం కలిపి రూ! 12690 కోట్ల రూపాయలు మా సర్పంచుల ఖాతాలో జమ చేయాలని మరియు మా సర్పంచులకు, ఎంపీటీసీలకు గౌరవ వేతనం నెలకు 15 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రామ సచివాలయాలను, గ్రామ వాలంటీర్లను పంచాయితీల ఆధీనంలోకి తీసుకురావాలని సర్పంచులు రాజకీయాలకతీతంగా తాడేపల్లి లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం దగ్గరికి వచ్చి కమిషనర్‌ని కలుస్తామంటే అరెస్టు చేస్తారా... ? ఈ చర్య అత్యంత దారుణమని, మా 12690 కోట్ల రూపాయలు మా సర్పంచుల ఖాతాలో జమ చేసేంతవరకు రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామని, ఇందుకోసం గ్రామస్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు ఉద్యమాన్ని ఉధృతం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చి మా సర్పంచుల యొక్క నిధులను, విధులను అధికారాలను సాధించుకొని తీరుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు.

## అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించిన తెలుగుదేశం నాయకులు

విశాలాంధ్ర - టెక్కలి : రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడ ఆదేశాల మేరకు టెక్కలి ఇందిరాగాంధీ కూడలిలో అన్న క్యాంటీన్ ను తెలుగుదేశం మండల అధ్యక్షులు బాగాది శేషగిరి ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆకలి బాధలు తీర్చడమే ధ్యేయంగా కింజరాపు అచ్చె న్నాయుడు, తెదేపా యన్ ఆర్ఐ వింగ్, టెక్కలి నియోజకవర్గం తెదేపా సాను భూతిపరులు సహాయసహకారంతో ప్రతీ పేదవానికి అతి తక్కువ ధరకే భోజనం అందించాలని ఉద్దేశంతో ప్రారంభించమని ఆనాడు ఎన్టీఆర్ ప్రతి పేదవాడికి కూడు, గూడు, నీడ ఉండాలని మంచి ఉద్దేశంతో అనాడు పార్టీ స్థాపించారు. అనేక ముఖ్య పనులపై వచ్చిన పేదవాళ్ళకి తిండికే ఇబ్బంది పడకుండా ఐదు రూపాయలకే అన్నం అందేలా అన్న క్యాంటీన్ లు ఏర్పాటు చేశారని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పేదవాడి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లో మూత పడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గం మరియు టెక్కలి మండలం ముఖ్య నేతలు, యువనేతలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ ఈసెట్‌లో 4వ ర్యాంకు సాధించిన శ్రీరామ్

విశాలాంధ్ర - సోంపేట : మండలం బట్టిగళ్లూరు గ్రామంనకు చెందిన మత్స్యకార కుటుంబానికి చెందిన బట్టి శ్రీరామ్ అనే విద్యార్థి ఏపీ ఈసెట్‌లో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించాడు. విజయవాడలో ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో సివిల్ డిప్లొమో పూర్తి చేసి చదువుతున్నాడు. రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించడం పట్ల తల్లి దండ్రులు బట్టి రేఖారావు దంపతులు మరియు ఉపాధ్యాయుడు కె.శోభన్‌బాబు, గ్రామ పెద్దలు అభినందించారు.

## ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : స్థానిక ఐసిసి సౌజన్యంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల- సురంగి రాజా మైదానంలో శ్రీమతి భానుమతి నర్సింగరావు స్మారక క్రికెట్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. పురుషుల టి20 క్రికెట్ టోర్న మెంట్ మొదటి సెమీఫైనల్ సోమవారం నిర్వహించగా మొదటి బ్యాటింగ్ చేసిన బ్రహ్మాపురం లీడ్స్ చెట్టు 166 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. రెండవ బ్యాటింగ్ చేసిన కవిత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 152 పరుగులకే పరిమితమవ్వడంతో ఒరిస్సా లీడ్స్ జట్టు విజేతగా నిలిచింది. సోమనాథ్ ప్రధాన్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కించుకున్నారు. పూల్ -బి లో జరిగిన మొదటి లీగ్ మ్యాచ్‌లో ఇచ్ఛాపురం వై.ఆర్.సి.సి. సోంపేట క్రికెట్ జట్టు తలపడ్డాయి. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో సోంపేట జట్టు 134 పరుగులు చేయగా, రెండవ ఇన్నింగ్స్ బ్యాటింగ్ చేసిన ఇచ్ఛాపురం వై.ఆర్.సి.సి జట్టు ఒక్క పరుగు ఆధిక్యతతో విజేతగా నిలిచింది. శంకర్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికై బహుమతిని దక్కించుకున్నారు.

## బాడ్మింటన్‌లో హర్షవర్ధన్ మూడో స్థానం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : నగరానికి చెందిన అండర్ - 13 బ్యాడ్మి ంటన్ వర్ధమాన క్రీడా కారుడు బి.ఎల్. హర్షవర్ధన్ గత వారంలో బీహార్ రాష్ట్రం గయాలో జరిగిన యోనెక్స్ సన్‌రైజ్ ఆల్ ఇండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బాడ్మింటన్ టోర్నమెంట్ 2023 క్రీడలో సెమీఫైనల్స్ వరకు వెళ్లాడు.

ప్రస్తుతం హర్షవర్ధన్ నేషనల్ ర్యాంకింగ్స్ లో మూడో స్థానం పొందారని, ఈ ఘనత సాధించిన మొట్టమొదటి శ్రీకాకుళం జిల్లా వాసి అవడం మనందరికీ గర్వకారణ మని శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నక్క రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. హర్షవర్ధన్ జాతీయస్థాయిలో మూడో ర్యాంక్ సాధించడానికి తోడ్పడినటువంటి విక్రాంత్ బ్యాడ్మింటన్ అకాడమీ చీఫ్ కోచ్ కే. విక్రాంత్‌కి, హర్షవర్ధన్ తల్లిదండ్రులకు మరియు విక్రాంత్ బ్యాడ్మింటన్ అకాడమీ కోచ్ వినయ్‌కి, శ్రీకాకుళం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ (ఎస్‌డీబీఏ) తరవున హృదయ పూర్వక అభినందనలు తెలియజేసు కుంటున్నట్లు రామకృష్ణ తెలియజేశారు. భవిష్యత్తులో హర్షవర్ధన్ మరింత ఉన్నత శిఖ రాలకు చేరి అంతర్జాతీయ, జాతీయస్థాయిలో మన దేశ ప్రతిష్టను, మన రాష్ట్ర ప్రతిష్టను, మన జిల్లా ప్రతిష్ఠను ఇనుమడింపచేయాలని మన స్ఫూర్తిగా శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ (ఎస్‌డీబీఏ) కోరు కుంటున్నామని తెలిపారు. ఈ ర్యాంకింగ్ సాధించిన బి.ఎల్. హర్షవర్ధన్ కు మరియు విక్రాంత్ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ విక్రాంత్ కి, శ్రీకాకుళం జిల్లా డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ (ఎస్‌డీబీఏ) చైర్మన్ నటుకుల మోహన్, కో చైర్మన్ తర్లాడ అప్పల నాయుడు, హానరబుల్ ప్రెసిడెంట్ శ్రీ అనుమంచి పల్లి వేణుగోపాల్ రావు, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ శ్రీ ధవళ రాజేంద్ర కుమార్, అధ్యక్షులు నక్క రామకృష్ణ, కార్య దర్శి అజయ్ కుమార్, ట్రెజరర్ గండేపల్లి జగన్, ఉపాధ్యక్షులు టాంపల గణపతి రావు, రౌతు సూర్యనారాయణ, డాక్టర్ సన్యాసిరావు, గజపతిరావు, జాయింట్ సెక్రటరీలు గెంజి భీమారావు, ఖాన్, వైకుంఠ రావు, పొట్నూరు అప్పారావు, ఎగ్జిక్యూటివ్ జాయింట్ సెక్రెటరీ నారా ఈశ్వరరావు, తదితరులు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

### సీపీఐ రాష్ట్ర నాయకులు చాపర సుందరలాల్

విశాలాంధ్ర - మందస : గిరిజన ప్రాంతాల పరిధిలో ఉన్న భూములు గిరిజనులకే ప్రభుత్వం అప్ప గించాలని, గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పట్టాలు మంజూరు చేయాలని సీపీఐ రాష్ట్ర నాయకులు చాపర సుందరలాల్ డిమాండ్ చేశారు. సోమవారం మందసలో గిరిజ నులతో సమావేశాన్ని నిర్వహించారు. గిరిజనులను రెవిన్యూ యంత్రాంగం కార్యాలయాలు చుట్టూ తిరగనివ్వకుండా భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. పోరాటాలు ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని, గిరిజనులు సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమానికి సన్నద్ధం కావాలని కోరారు. గిరిజన గ్రామాల్లో సమస్యలు పరిష్కరించని దోపిడీ పాలక వర్గాలను నిలదీయాలని కోరారు. ఈ నెల 22వ తేదీన జరిగే శ్రీకాకుళ: జిల్లా గిరిజన సమాఖ్య మహాసభను విజయవంతం చేయాలని, 27, 28, 29 తేదీల్లో అన్నమయ్య జిల్లాలో జరిగే గిరిజన మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో గిరిజన సంఘం నాయకులు సవర లచ్చయ్య, సవర హరిక్రిష్న, సవర ఎంగిలాకు, క్రిష్ణారావు, రామయ్య, బాబూరావు, గంగాధర్, అప్పన్నతో పాటు గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.మన్మధరావులు పాల్గొన్నారు.

## పేదలపాలిట వరం అన్నా క్యాంటీన్...75వ రోజు కొనసాగింపు

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : పేదల ఆకలి తీర్చడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని, దాని కోసమే అన్నాక్యాంటీను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తామని టిడిపి నియోజకవర్గ యువ నాయకులు మరియు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. టీడీపీ యువనాయకులు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నాక్యాంటీన్ సోమవారంతో 75వ రోజు కొనసాగించారు. అలాగే పాత బస్టాండ్‌లో 75వ రోజు కూడా అన్న క్యాంటీన్ ను నిర్వహించారు. అలాగే మొబైల్ వ్యాన్ల ద్వారా నగరంలో పల్సోట పేదలకు నిరాశ్రయులకు భోజనాలను అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ, మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం 2024 లో అధికారంలోకి వస్తుందన్నారు. 2024 లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరలా అన్నా క్యాంటీన్లను కొనసాగిస్తారని చెప్పారు. అన్న క్యాంటీన్ ల ద్వారా ప్రతిరోజు జిల్లాలో వేలాది మంది కడుపు నింపుకునే వారన్నారు. చంద్రబాబునాయుడు మరలా ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన పాలన అందిస్తారని, నేటి వైస్సార్సీపీ పాలనలో రాష్ట్రంలో పెరిగిన నిత్యావసరధరలతో పేదల, సామాన్యుల బతుకులు చిన్నాభిన్న మైనవని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 545 మంది అన్నార్తులు భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలోవార్డ్ మాజీ కౌన్సలర్ అంబటి లక్ష్మిరాజ్యం, మోహన్, శాంత, ఆనంద్ పాల్గొన్నారు.

## బీజామృతంతో విత్తన శుద్ధి... విత్తనాలకు రక్షణ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలం ఎచ్చెర్ల గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మహిళా సంఘ సభ్యులు చేత వరి విత్తనాలను సామూహికంగా బీజామృతంలో విత్తన శుద్ధి చేయించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇన్చార్జి సువ్వారి సన్యాసిరావు మాట్లాడుతూ గ్రామంలో రైతుల చేత ప్రకృతి వ్యవసాయ సాగును చేసేలా చేస్తున్నామని అందులో భాగంగా ఈ బీజామృతంతో విత్తన శుద్ధి అనే కార్యక్రమాన్ని చేసామని అన్నారు. విత్తనాలను విత్తన శుద్ధి చేసుకోవడం వలన భూమి నుంచి ఎటువంటి తెగుళ్ల అలాగే చీడపీడలు సోకకుండా విత్తనాలకు రక్షణ ఉండి మంచి ఆరోగ్యకరమైన పైరు పెరుగుతుందని తెలిపారు. అందువలన రైతులు అందరూ కూడా ప్రకృతి సేద్యంలో పంటలను సాగు చేసే ముందు విత్తన శుద్ధి అనేది తప్పనిసరిగా చేసుకోవాలని చెప్పారు. గ్రామంలో రైతులందరూ కూడా ఎరువులు పురుగుమందులు ఉపయోగించకుండా కేవలం ప్రకృతి వ్యవసాయాన్ని చేస్తే పంటలకు అవసరమైన పెట్టుబడులు తగ్గి మెరుగైన ఫలితాలు పొందవచ్చునని రైతులకు వివరించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అయినా శ్రీదేవి, తులసి మరియు మీన తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సహించాలి : జిల్లా బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షులు కోత

విశాలాంధ్ర - పలాస : ప్రతి ఒక్కరు క్రీడలను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి క్రీడా కారులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటు న్నారని జిల్లా బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షులు, పలాస కాశీబుగ్గ మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, కార్యదర్శి మురళీ వర్మరాజులు అన్నారు. ఇటీవల టెక్కలిలో శ్రీ కనక దుర్గా బాల్ బ్యాడ్మింటన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల బహుమతుల ప్రధా నోత్సవంలో పాల్గొన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో మూడు మహిళా బృందాలు, 13 పురుషుల బృందాలు పాల్గొన్నాయని తెలిపారు. పోటీల్లో మొదటి విజేతలుగా టెక్కలి, రెండో స్థానం ఎచ్చెర్ల, మూడో స్థానం రాజాం, నాలుగో స్థానం పలాస క్రీడాకారులు కైవసం చేసుకున్నారని తెలిపారు. అలాగే మహిళా విభాగంలో పలాస, ఎచ్చెర్ల, రాణివాడ బృందాలు విజేతలుగా నిలిచాయని అన్నారు. ప్రతీ గ్రామంలో క్రీడలను ప్రోత్సహించేందుకు గాను తనవంతు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమత్రి జగన్మోహనరెడ్డి చాప్ ద్వారా 5 లక్షల రూపాయలు క్రీడల కోసం కేటాయించడం జరిగిందని, ఇటువంటి క్రీడలు జిల్లా స్థాయిలో జరిగితే మరింత మంది క్రీడాకారులు రాణించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పాతపట్నం మండలం తిడ్డిమిలో 'జగనన్న సురక్ష'

విశాలాంధ్ర - పాతపట్నం : మండలం తిడ్డిమి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రత్యేకంగా మండల సురక్ష టీం వచ్చి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. తిడ్డిమి సచివాలయ పరిధిలోగల ప్రజలు సమస్యల పై అధికారులు స్పందించి వారికి అవసరమగు ధృవపత్రాలను అందజేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ తూలుగు ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి మంచు కరుణాకరరావు, తాసిల్దార్ రవిచంద్ర, ఎంపీడీవో జయంతి ప్రసాద్, తో పాటు పిఎసిఎస్ అధ్యక్షులు ఎం శ్యామ్ సుందరరావు, పాతపట్నం వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, మండల సచివాలయ కన్వీనర్ ఏనుగుతల సూర్యం,జిల్లా ఆదివాసి సంఘ అధ్యక్షుడు గురాడి అప్పన్న, సర్పంచులు డొక్కర పురుషోత్తం, పనుకు మోహనరావు, ప్రహ్లాద పొల్లయి, గురాడి సర్పంచ్ శిష్ట తులసి నాయుడు, ఎంపీపీ ప్రతినిధి దొర పార్వతీశం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, తిడ్డిమి ఎంపీటీసీ కొప్పల గీత, ఈఓపిఆర్డి నరసింహ ప్రసాద్ పండా, తో పాటు కర్రి లక్ష్మీనారాయణ, పెద్దింటి తిరుపతిరావు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటర్, కార్యకర్తలు, అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## టాయిలెట్లు నిర్మాణానికి అడ్డంగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలి

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని నెలవంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు నేడు పనుల్లో భాగంగా నిర్మాణ పనులు చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులకు హై టెన్షన్ విద్యుత్ తీగలు అడ్డంగా ఉన్నాయని వాటిని విద్యుత్ శాఖ అధికారులు తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని పాఠశాల ప్రధానో పాధ్యాయుడు గంగయ్య పత్రిక ముఖంగా తెలియజేశారు. నాడు నేడు పనుల్లో భాగంగా పాఠశాల ఆవరణంలో నిర్మాణ పనులు చేపడుతున్న మరుగుదొడ్లు 75 శాతం పని పూర్తయిందని హై టెన్షన్ విద్యుత్ వైర్లు అడ్డంకి తో నిర్మాణ పనులు నిలిపివేయడం జరిగిందని తెలిపారు.సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు విద్యుత్ వైర్లు తొలగించాలని లికిత పూర్వకంగా సమాచారం అందజేసిన నేటికీ విద్యుత్ వైర్లు తొలగించే దాఖలాలు లేవని అన్నారు.దీంతో మరుగుదొడ్ల నిర్మాణానికి అడ్డంకి ఏర్పడిందని వెంటనే విద్యుత్ వైర్లు తొలగించి విద్యుత్ శాఖ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

## మెకానిక్స్ ది కీలక వృత్తి...మెకానిక్స్ డే లో సిఐ వేణుగోపాల్

విశాలాంధ్ర - కొత్తూరు : సమాజంలో మెకానిక్స్ కీలక వృత్తి అన్ని వర్గాలతో మంచి పరిచాయాలుంటాయి అని కొత్తూరు పోలీస్ సర్కిల్ ఇంస్పెక్టర్ వేణుగోపాల్ రావు అన్నారు. సోమవారం ఇక్కడ మెకానిక్స్ డే సందర్భంగా ఆ యూనియన్ ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐ వేణుగోపాల్ మాట్లా డుతూ సమాజంలో ఒక గౌరవమైన వృత్తి మెకానిజం అని ఆయన అన్నారు పెద్ద చదువులు అక్కర లేదు శ్రద్ధ,కృషి. నలుగురిలో కలిసిపోయే తత్వం ఉంటే చాలు తమ కాళ్ళు పై నిలబడి జీవనం సాగించే ఏకైక వృత్తి మెకానిజం అని ఆయన అన్నారు బ్యాంక్‌లు ముందు కొచ్చి రుణ సదుపాయం కల్పించాలని అని సిఐ వేణుగోపాల్ అన్నారు అంత కముందు కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ వెలుగు అసోసియేషన్ డైరెక్టర్ బి.సంజీవురావు, గౌరవ అధ్యక్షులు భాస్కరరావు, అధ్యక్షులు పి.చంద్ర రావు, ఉపాధ్యక్షులు పి.లక్ష్మణ్ రావు, కార్యదర్శి వేంకట రమణ, సంఘ సభ్యులు వెంకట రమణ, రమేష్, భాస్కరరావు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : రాష్ట్ర అభివృద్ధి పూర్తి స్థాయిలో జరగాలంటే చంద్రబాబు నాయుడు వద్దనే సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలం కన్నేవలస పంచాయతీలో సోమవారం టీడీపీ నాయకులు నిర్వహించిన రాష్ట్రానికి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామాల్లో పర్యటించి ఇంటింటికివెళ్ళి మేనిఫెస్టో గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఊర్లో వారికి తీసుకు వెళ్ళి ఎక్కడో సుమారు ఐదు కిలోమీటర్లు దూరంలో గల ఊడికలపాడు గ్రామానికి సమీపంలో కొండవద్ద జగనన్న కాలనీలని అక్కడ ఇళ్ళు స్థలాలు ఇచ్చారనివారు అక్కడకి వీరు వెళ్ళలేరు. ఇక్కడ ఉండడానికి ఇళ్లు లేదని ఆయన అన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సంతోషంగా వ్యవసాయం చేసుకున్న రైతులు ఇప్పుడు వ్యవసాయం పూర్తిగా చతికిలపోడిపోయిందని, రైతులు పంటలపై పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక అప్పులు చేసి నష్టపోతున్నారని ఆయన తెలిపారు. కేవలం డబ్బు పంచటం వల్లనే అభివృద్ధి కాదనిఅన్ని విధాల అన్ని రంగాలు అభివృద్ధి చెందుతేనే రాష్ట్రం అభివృద్ధి జరిగినట్లు అవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడుని గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. సంక్షేమ పథకాలు అన్ని కొనసాగుతాయని ఏ ఒక్కటి ఏ ఒక్క లబ్ధిదారుడికి అన్యాయం జరగకుండా పాలన అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపీపీలు తర్ర రామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి, దేశం నేతలు వెలమల కామేశ్వరావు, నంబాళ శ్రీనివాస్, గొండు లక్ష్మణరావు, కోరాడ గోవిందరావు, కర్రి అప్పారావు, పట్ట సింహాచలం, హనుమంతు అప్పలరాజు, స్థానిక సర్పంచ్ రావాడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్‌కు వందిస్తే వేతనదారుడుకు వారానికి రూ. 1600

- జగనన్న సురక్షలో అధికారులకు వేతన దారులు పిర్యాదు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మా ఫీల్డ్ అసిస్టెంట్‌కు వారానికి ఒక్కో వేతన దారుడు రూ. 100లు ఇస్తే ఆ వేతన దారుడుకు వారానికి రూ. 1600లు వేతనం వచ్చేటట్లు చేస్తున్నాడని, లేకుంటే వారానికి రూ. 900 నుంచి రూ. 1000లు వేస్తున్నారని మండలం కొత్తపల్లి సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీడీవో కె. ఫణీంద్ర కుమార్, తహసీల్ధార్ జామి ఈశ్వరమ్మలకు వేతన దారులు పిర్యాదు చేశారు. సోమవారం కొత్తపల్లి గ్రామంలో ఎంపీపీ రోణంకి ఉమా మల్లేశ్వరరావు, జడ్పీటీసీ దుబ్బ వెంకటరావుల ఆద్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి పంచాయతీకి చెందిన పలువురు వేతనదారులు అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడుతూ తమ ఫీల్ట్ అసిస్టెంట్ ప్రతీ వేతన దారుడు వారానికి రూ. 100లు ఇస్తే పై అధికారులకు ఈ డబ్బులు ఇచ్చి మీరు వారానికి రూ. 1600 వరకు డబ్బులు పడేవిధంగా చేస్తానని, లేకుంటే వారినికి రూ. 900లు మాత్రమే వస్తుందని చెప్పడంతో పీల్డ్ అసిస్టెంట్‌కు ఒక్కో వేతన దారుడు వారానికి రూ. 100 ఇస్తున్నామని పిర్యాదులో తెలిపారు. అలాగే గ్రామం నుంచి ఇతర ప్రాంతాలకు వలస కూలి పనికి వెళ్ళిన వారికి సుమారు 100మందికి పైగా పనికి రాకుండానే వారి పేరునా మస్టరు వేస్తున్నాడని పిర్యాదు చేశారు. 2021 సంవత్సంలో చాలా మందికి వేతనాలు కూడా చెల్లించలేదని వారు అధికారులు వద్ద వాపోయారు. బిసీలకు మాత్రమే పని కల్పించి ఎస్సీలకు పనికల్పించటం లేదని పలువు వేతన దారులు అధికారులకు తెలిపారు. ఇటీవల గ్రామంలో జరిగిన ఉపాధి వేతన దారులు గ్రామ సభను కూడా తమకు పిలవకుండా వారికి నచ్చినవారికి పిలుసుకొని గ్రామసభ నిర్వహించారని, అలాగే ఉపాధిహామీ అడిట్ కూడా తమకు తెలియకుండా నిర్వహించారని వేతన దారులు వి. రామారావు, బి. మహలక్ష్మి, బి. మీనాక్షి, ఎం. కాంతమ్మ, ఎస్. అరుణ, దుబ్బ కురమయ్య, బొమ్మాళి అదిలక్ష్మితో పాటు మాజీ సర్పంచ్ శిమ్మ సింహాచలం పిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జీ దువ్వాడ వాణి జగనన్నసురక్ష కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పలు ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మంద లోకనాధం, స్థానిక సర్పంచ్ బొమ్మాళి హిందు, ఎంపీటీసీ వంకు లక్ష్మిరాము, ప్రజాప్రతినిధులు ఎస్. హేమసుందర రాజు, గడ్డవలస నాగభూషణ రావు, వ్యవసాయశాఖ అధికారి ఎస్.గోవింద రావు, హౌసింగ్‌శాఖ ఏఈ పాపినాయుడు, డీటీ ఆర్. మధు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించేందుకే జగనన్న సురక్ష

విశాలాంధ్ర - పలాస : గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశ పెట్టారని పలాస ఎంపీపీ ఉంగ ప్రవీణ అన్నారు. మండలంలోని టెక్కలి పట్నం సచివాలయం వద్ద సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందకపోతే జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని చెప్పారు. గ్రామాల్లో సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దమే వైసిపి ప్రభుత్వం లక్ష్యం అన్నారు. అనంతరం 330 వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి, పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, ఎంపీడీవో ఎస్ రమేష్ నాయుడు, మండల స్థాయి అధికారులు, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో పలువురి చేరిక

విశాలాంధ్ర - కొత్తూరు : తెలుగుదేశం ప్రకటించిన భవిష్యత్ కు గెరెంటీ కార్యక్రమంలో భాగంగా ఆరు సంక్షేమ పథకాలు ను గ్రామాల్లో ప్రజలకు వివరించేందుకు చేపట్టిన పర్యటన లో భగంగా సోమవారం పాతపట్నం టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కలమట వేంకట రమణ గిరిజన గ్రామలైన ఆల్తి పంచాయతీ, రాయల పంచాయతీ గ్రామాల్లో పర్యటించారు. ఇందికు సంబంధించిన కర పత్రాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమం సందర్భంగా వైసిపి పార్టీ నుండి పలువురు టీడీపీ లో మాజీ ఎమ్మెల్యే కలమాట సమక్షంలో చేరారు.

## గిరిజనుల అభివృద్ధికి వందన వికాస కేంద్రాలు

డిఆర్డిఎ పీడీ విద్యాసాగర్ రావు

విశాలాంధ్ర - మెళియాపుట్టి : గిరిజనుల అభివృద్ధికి ప్రధానమంత్రి వందన వికాస కేంద్రాలని ఏర్పాటు చేయడం జరిగిందని డిఆర్డిఏ పీడీ విద్యాసాగర్ రావు అన్నారు. సోమ వారం నాడు ఆయన మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాల యాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి, ఈ సందర్భంగా ఆయన ప్రధానమంత్రి వందన వికాస కేంద్రాలను పరిశీలించారు. వాటి పని విధానాన్ని చూసి పూర్తి వివరా లను సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. అనంతరం అగర్బత్తి తయారీ విధానాన్ని సైతం పరిశీలించారు. తయారీదారులైన మాట్లాడారు. అనంతరం సిబ్బందితో సమా వేశం నిర్వహించి శాఖపరమైన విషయాలను గూర్చి చర్చించి జిల్లాలో మండలాన్ని ఉన్నతమైన స్థానంలో ఉంచాలన్నారు. గిరిజన ప్రజల అభివృద్ధికి మరింత తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఆయనతో పాటు ఎంపీడీవో చంద్రకుమారి, వెలుగు ఏపీఎం లలిత, ఉపాధిహామీ ఏపిఓ రవి, వెలుగు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నందిగాంలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర - నందిగాం : జగనన్న సురక్ష పథకంతో సమస్యలు లేని ఆదర్శ గ్రామాలను తయారు చేయడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని పేరాడ తిలక్ అన్నారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల పూర్తిస్థాయిలో అందజేస్తామని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ తిలక్ అన్నారు. సోమవారం నందిగాం మండలం శివరాంపురంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని తిలక్ మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన లబ్ధిదారులందరికీ నేరుగా ప్రభుత్వ పథకాలు వారి ఖాతాలకు జమ చేయడం చేస్తున్నారని అన్నారు. లంచగొండితనం లేకుండా పేదలకు పథకాలు అందజేయాలన్నదే ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు కోరమాన బాలకృష్ణ రావు, స్థానిక సర్పంచ్ సబ్బి జానకిరామ్, అంబొడి విష్ణు, ఎంపీడీవో శివప్రసాద్, తహసిల్దార్ వై పద్మావతి, పలువురు ఎంపీటీసీలు సర్పంచులు, తదితరులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయండి

క్లోరైడ్ బారి నుండి మమ్మల్ని కాపాడండి.

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండలంలో వ్యాసర్ల పేట గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటు వంటి జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీటి కొళాయిల పనులు ఇదివరకే పూర్తి చేశారు. లక్ష రూపాయలు వెచ్చించి బోర్ తీయగా క్లోరైడ్ వాటర్ రావడంతో మంచినీటి సరఫరా నిలిపివేశారు. మరో 500 మీటర్ల దూరంలో మరో బోరును తవ్వించారు. అయితే ల్యాబ్ లో వాటిని పరీక్షించగా ఈసారి క్లోరైడ్ లేని మంచినీరు లభించడంతో ఊపిరి పీల్చుకున్నారు. అయితే సమస్య ఇక్కడే మొదలైంది. సదరు బోరు గ్రామానికి దూరంగా ఉండటం వల్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంలో జాప్యం నెలకొనడంతో బోరు ఉన్నా...! ప్రజలకు రక్షిత మంచినీరు మాత్రం అందుబాటులో లేదు. ఇప్పటికే గ్రామంలో ఉన్నటువంటి బోర్లలో క్లోరైడ్ ఉందని పలుమార్లు గ్రామస్తులు అధికారులు తెలియజేయడంతో గ్రామానికి దూరంగా నూతన బోరును ఏర్పాటు చేశారు. అయితే గ్రామస్తులు ఇప్పటికీ ఫ్లోరైడ్ వాటర్ తాగవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ మధ్యకాలంలోనే మరోసారి పరీక్ష చేయగా క్లోరైడ్ ఉందని అధికారుల నిర్ధారించినట్టు సమాచారం. కనీసం ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని త్వరితి గతిన విద్యుత్ ట్రాన్స్ఫారంను ఏర్పాటుచేసి మమ్మలని క్లోరైడ్ బారి నుంచి కాపాడండి అని గ్రామస్తులు వేడుకుంటున్నారు. వారం పది రోజుల్లో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తాం... సరుబుజ్జిలి మండల విద్యుత్ శాఖ అధికారి పైడి వెంకట అప్పలనాయుడుని వివరణ కోరగా గత 20 రోజుల క్రితమే మా దృష్టికి వచ్చిందని, ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు సంబంధించినటువంటి కార్యకలాపాలు వేగవంతం చేశామని, జలజీవన్ మిషన్ సంబంధించి సుమారు 18 లక్షలు మంజూరు అయిందని, మా పై అధికారులతో సంప్రదించి మరో వారం పది రోజుల్లో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలని సంతబొమ్మాళి పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి, ప్రజా వైద్యులు డాక్టర్ కలింగపట్నం లక్ష్మీ అప్పారావు కోరారు. సోమవారం సంతబొమ్మాళి సచివాలయం 2 పరిధిలోగల లక్ష్మీపురం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని టీకాలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమ, పశువుల సంరక్షణ కోసం అనేక ఉచిత పథకాలు ప్రవేశపెట్టారని ఇందులో భాగంగానే ఉచిత పశువైద్య శిబిరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య శాఖ సిబ్బంది వీరస్వామి, డి.తిరుపతి రావు,రైతులు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాతో రీసర్వే ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం బోరుభద్ర రెవెన్యూ గ్రూపులో ప్రజా ప్రతినిధులు డ్రోన్ కెమెరాతో భూములకు సంబంధించి రి సర్వే ను ప్రారంభించారు. దీంతో రైతులకు సంబంధించిన భూములు యొక్క సర్వే నంబర్లు, క్రమ పద్ధతిలో విస్తీర్ణం స్థిరంగా ఉండేందుకు ప్రభుత్వం సమగ్ర భూ సర్వే నిర్వహిస్తుందని బోరుభద్ర పంచాయతీ సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం, ఎంపీటీసీ ప్రతినిధి చింతాడ చిన్నారావు అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక వీఆర్వోలు బృందం, పిరియా రమణ, వైకాపా నాయకులు బుసకల లక్ష్మయ్య, రైతు గున్న కృష్ణ రావు ఉన్నారు.

## భారతీయ గురుపరంపర గొప్పది

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : ప్రాచిన భారతీయ గురు వ రంపర గొప్పదని గాయత్రి కాలేజీ అఫ్ సైన్స్ అండ్ మేనేజ్ మెంట్ కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు అన్నారు. కళాశాల తెలుగు విభాగం ఏర్పాటు చేసిన గురుపూర్ణిమ కార్యక్రమం లో అయన ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. వ్యాసుడు నారాయణుడు అవతారం. ప్రతీ యుగం లోను విష్ణువు గురువుగా అవతరిస్తాడని అయన అన్నారు. విద్యార్థులు ఆయనకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం అధ్యాపకులు భమిడిపాటి గౌరిశంకర్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకు పోరుబాటే సాధ్యం

విశాలాంధ్ర - పొందూరు : రాష్ట్రంలో ఉపాధ్యాయసమస్యలపై ఏపీటీఎఫ్ నిరంతరం రాజీలేని ఊరు బాట తోనే సాధ్యమ వుతుం దని మండల ఏపీ టీఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు మొగదాల రమణ రావు, డి. శ్రీనివాస రావు, రాష్ట్ర కౌన్సిలర్ కోరుకొండ విజయకుమార్ అన్నారు. మండలకేంద్రంలో ఏపీటీఎస్ మండల కార్యవర్గ సమావేశం నిర్వ హించారు. ప్రభుత్వం సీపీఎస్, పీఆర్సీ ఎరియర్స్తో పాటు పలు సమస్యలపై నిర్లక్ష్యం ప్రదర్శి స్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తారు. సమస్యల పరిష్కారానికి దశలవారీ పోరాటాలు చేస్తుందన్నారు. ఈ సమావేశం కనకారావు, రంగారావు, పివి రమణమూర్తి, రఘునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మనిషికి సంపద

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఆరోగ్యమే మనిషికి సంపద అని వాకర్స్ ఇంటర్నేషనల్ 102 జిల్లా గవర్నర్ కర్రోతు సత్యం అన్నారు. మారుతీ వాకర్స్ క్లబ్, కొంక్యాన గోవిందరాజులు చారిటబుల్ ట్రస్టు, పీఎంకే యోగా క్లబ్ ఆధ్వర్యంలో వేసవి యోగా శిక్షణ ముగింపు కార్యక్రమం సందర్భంగా సర్టిఫికెట్లు, మెడల్స్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా కర్రోతు సత్యం మాట్లాడుతూ యోగా ధ్యానం మూలంగా మనిషి ఆరోగ్యవంతుడిగా ఉండవచ్చునని, ఆరోగ్యంగా మనిషి ఉంటే వైద్యుల వద్దకు వెళ్లాల్సిన అవసరమే రాదన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ 102 డిప్యూటీ గవర్నర్, మారుతీవాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కొంక్యాన మురళీధర్ మాట్లాడుతూ యోగా గురువుల పర్యవేక్షణలో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం యోగా శిక్షణ ఇవ్వడంతో పాటు విద్య, వైద్యం, ఆరోగ్యం, సామాజిక అంశాలపై అవగాహనా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. కర్రోతు సత్యం, యోగా గురువులు ఓంకార స్వామిలను సత్కరించారు. వాకర్స్ క్యాబినెట్ సెక్రటరీ సంజీవరావు, యోగా గురువు పాండ్రంకి మురళీకృష్ణ, ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్, వాకర్స్ క్లబ్ కార్యదర్శి పొట్నూరు నాగేశ్వరరావు, ట్రెజరర్ పంచాది నారాయణమూర్తి, సభ్యుడు ఇప్పిలి రమేష్ ప్రసంగించారు. యోగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి వాకర్స్ గవర్నర్ కర్రోతు సత్యం చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మారుతీవాకర్స్ క్లబ్ సభ్యులు, యోగా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కలెక్టర్ దృష్టికి దిమిలి కిడ్నీ సమస్యలు... గ్రీవెన్స్‌లో వినతిపత్రం

విశాలాంధ్ర - కొత్తూరు : కొత్తూరు మండలం దిమిలి గ్రామంలో కిడ్నీ వ్యాధితో పలువురు బాధ పడుతున్న పరిస్థితులు ను వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వరప్రసాద్‌రావు బృందం సోమవారం గ్రీవిన్స్ లో జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చింది కారనాలు తెలియదు దిమిలి గ్రామంలో ప్రబలిన కిడ్నీ వ్యాధి వల్ల పదుల సంఖ్యలో బాధ పడుతున్నారు కొందరు ప్రేవేట్ డాక్టర్స వద్ద చికిత్స పొందుతున్నారు గ్రామంలో ప్రతీ ఇంటా వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లోతుగెడ్డతో పాటు వైసీపీ నాయుకులు, ఆసుపత్రికమిటీ డైరెక్టర్ మొజ్జడా చక్రపాణి, మాజీ ఎంపీటీసీ కోయిలావు సంజీవ్ రావు, వైసీపీ జిల్లా నాయుకులు రేగేటి కన్నయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల వ్యాన్ బోల్తా... ఒకరికి స్వల్ప గాయాలు

విశాలాంధ్ర - పలాస : మండలం కిష్టిపురం సమీపంలో ఒక ప్రైవేటు పాఠశాలకు చెందిన వ్యాన్ సోమవారం బోల్తా పడడంతో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి. విద్యార్థులతో వెళ్తున్న టాటా మ్యాజిక్ వ్యాన్ బోల్తా పడడంతో ఈ ప్రమాదం జరిగింది. మెళియాపుట్టి మండలం కరజాడ నుంచి సమీప గ్రామాల్లో ఉన్న విద్యార్థులను ఎక్కిస్తూ కిష్టిపురం గ్రామ వద్దకు చేరుకునే సమయంలో ముందు టైరు వద్ద ఉన్న కట్‌లేట్ ప్లేట్స్ ఒక్కసారిగా ఊడిపోవడంతో వ్యాన్ బోల్తా పడింది. అందులో ఉన్న 12 మంది విద్యార్థులుండగా బ్రాహ్మణతర్లా గ్రామానికి చెందిన ఒకటో తరగతి చదువుతున్న లక్కికు స్వల్ప గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు విద్యార్థుల తల్లిదండ్రులు సంఘటన స్థలానికి చేరుకొని తమ పిల్లలకు ఏం జరిగిందోనని ఆందోళన చెందారు. ఎవరికి ప్రమాదం జరగకపోవడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు.

## ఎమ్మెల్సీ నర్తు రామారావుకు ఘనసత్కారం

విశాలాంధ్ర - కవిటి : స్థానిక సంస్థలు ఎమ్మెల్సీగా అఖండ మెజారిటీతో గెలుపొందిన నర్తు రామారావుకు బెలగాం పంచాయతీ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ మేరకు ఆదివారం జాడుపుడి బ్రిడ్జి వద్ద వైయస్సార్ జెండాను ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆవిష్కరణ చేశారు. అనంతరం పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్ళి గ్రామ లోని అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్సీ నర్తు రామారావు ను స్థానిక సర్పంచ్ ప్రతినిధి ఈశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయకర్త సాయిరాజ్ చేతుల మీదుగా చామంతి రామారావు దంపతులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంచిలి ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, కవిటి ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, ఇప్పిలి కృష్ణారావు, ఉలాల కోదండరవు, బోర పుష్ప, నూతలపాటి బాబురావు, గుమ్మడి రామదాసు, ఉలాల దివ్యభారతి, కృష్ణారావు రౌలో, పంచాయతీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల నియామకానికి ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర - పలాస : పలాస మున్సిపల్ కార్యాల యంలో సోమవారం వాలంటీర్లకు మున్సిపల్ కమిష నర్ టి.నాగేంద్రకుమార్ ఇంటర్వ్యూలు నిర్వ హించారు. మున్సిపాలిటీ పరిధిలో చినబాడాం రెండు బి.సి-ఎ కేటగిరి, సూదికొండ ఒకటి, గాంధీనగర్ ఒకటి బి.సి-డి కేటగిరి, పురుషోత్త పురం-1లో ఒకటి బి.సి-ఎ ఒకటి, బత్తులవీధి మూడుకు బి.సి-ఎ, రెండు బి.సి-డి ఒకటి చొప్పున్న అలాగే పురుషోత్తపురం-2 ఒకటి బి.సి-ఇ కేటగిరిలో 9 వాలంటీర్ల పోస్టుల ఖాళీగా ఉండడంతో ఇటీవల ఇచ్చిన నోటిఫికేషన్‌కు 22 మంది ధరఖాస్తులు చేసుకున్నారు. అందులో 13 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని కమిషనర్ టి.నాగేంద్రకుమార్ తెలిపారు. ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న వారిలో ఎ.ఇ అవినాష్, ఆర్.వో అప్పలస్వామిలు ఉన్నారు.

## రీ సర్వే చేయించాలని తహశీల్దార్‌కు వినతి

విశాలాంధ్ర - కవిటీ : జగనన్న సురక్ష కార్యక్రమంలో తమకు తెలియకుండా తమ ప్రమేయం లేకుండా మాయ మాటలతో తప్పుడు సర్వే చేపట్టి తప్పుడు సమాచారంతో గ్రామ వాలంటీర్లు తమకు అన్యాయం చేశారని రీ సర్వే చేపట్టి తమకు న్యాయం చేయాలని బొరివంక గ్రామానికి చెందిన బెంతో ఒరియా యూత్ ప్రెసిడెంట్ సుమన్ బిసాయి,సెక్రటరీ బృందావన్ బిశాయి,కాళీ సాహు తో పాటు బెంతో ఒరియా యువకులు తహసిల్దార్ శేఖర్ కు వినతిపత్రం అందజేశారు. జగన్న సురక్ష కార్యక్రమం సర్వేలో గ్రామానికి చెందిన నలుగురు వాలంటీర్లు మాయ మాటలు చెప్పి వేలుముద్ర వేయించి తప్పుడు సర్వే చేపట్టి తమకు అన్యాయం చేశారని అన్నారు. కావున రీ సర్వే చేపట్టి తమకు న్యాయం చేయాలని వినతిలో పేర్కొన్నారు.

## అండర్ పాసేజ్‌కు విజ్ఞప్తి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : రైల్వే నార్త్ క్యాబిన్ దగ్గర ఎల్సీ గేట్ వల్ల పలు గ్రామాల ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారని, అక్కడి సమస్యను పరిష్కారించాలని జనసేన రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేసింది. సమస్య పరిష్కారం కోసం గతంలో ఆ పార్టీ ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో డి.ఆర్.ఎం.ను సంప్రదించేందుకు లభించిన హామీ మేరకు సోమవారం అవకాశం దక్కడంతో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు తదితరులు డి.ఆర్.ఎం. రింకేష్‌ను కలిసి సమస్యలు వివరించారు. స్పందించిన ఆయన రైల్వే ఇంజనీరింగ్ అధికారుల బృంధాన్ని పంపి అవకాశాలు పరిశీలించి అండర్ పాసేజ్ నిర్మాణాన్ని పరిశీలిస్తామని చెప్పారు. జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బైపల్లి ఈశ్వర రావు, హరి బెహరా, డొక్కరి ఈశ్వరరావు, సాహుకారి క్రిష్ణమూర్తి, దివాకర్, రమణారావు తదితరులు డి.ఆర్.ఎం.ను కలిసిన వారిలో ఉన్నారు.

## మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్ నవీన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో జూలై 8 వ తేదీన నరసన్నపేట నియోజకవర్గం లోని జలుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నిర్వహించబడుతున్న మెగా జాబ్ మేళా పోస్టర్ ను జిల్లా జాయింట్ కలెక్టరు యమ్.నవీన్ చేతులమీదుగా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆవిష్కరిచారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళా లో సుమారు 11 స్థానిక మరియు బహుళజాతి ప్రైవేట్ సంస్థలు ఇంటర్వ్యూ లు నిర్వహిస్తారని ఈ సదవకాశాన్ని పదవ తరగతి నుంచి పి.జీ వరకు ఏదయినా విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువత సద్వినియోగ పరచుకోవాలని, మరిన్ని వివరాలకొరకు 6301045132, 6301275511 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎస్.ఎస్.డి.సి జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.బి సాయి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని అర్.బెలగాం పంచాయితీ జాడుపుడు ఆర్.ఎస్ సాయిబాబా ఆలయం, జగతి శివాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన సాయి బాబా ఆలయంలో శనివారం గురుపౌర్ణమి సందర్భంగా గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుండి సాయిబాబాకు ప్రత్యేక అలంకరణ చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున కాకడ హారతి, మధ్యాహ్నం మధ్యాహ్న హారతి, సాయంత్రం సంధ్య హారతి, రాత్రి సేజ్ హారతి పూజలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## అధిక ఫీజుల దోపిడీ అరికట్టాలి : తలసముద్రం సూర్యం

విశాలాంధ్ర - టెక్కలి : ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో అధిక ఫీజుల దోపిడీ అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలసముద్రం సూర్యం జిల్లా అధ్యక్షులు ఎన్ దేవరాజు ఆధ్వ ర్యంలో ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి (ఆర్ఐఒ) పి.దుర్గారావు కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు యూనిఫామ్ పుస్తకాలు అమ్ముతూ వసూలు చేస్తున్నారని ప్రభుత్వ నిబంధన ప్రకారం ఫీజులు నోటీస్ బోర్డులో పెట్టాలని, విద్య హక్కు చట్టం ప్రకారం 100 శాతం మంది విద్యార్థులకు 25 శాతం విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలన్న నిబంధనను ఏ ఒక్క ప్రైవేట్ యాజమాన్యం పాటించడం లేదన్నారు. గాలి వెలుతురు లేని బహుళ అంతస్తులు పాఠ్యాంశాలు బోధన సరికాదన్నారు, విద్యార్థులకు మంచినీరు, సైకిల్ స్టాండ్ డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని, ప్రతి నెల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయాలని, ఒకే కళాశాల అనుమతి తో రెండు లేక మూడు కాలేజీలు నడుపుతున్న కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని ఆయన అన్నారు. పాఠశాల పరిరక్షణకై ఉద్యమాలు చేస్తామని అందరికీ విద్య అందుబాటులో ఉండే విధంగా కేంద్ర బడ్జెట్లో 10శాతం రాష్ట్ర బడ్జెట్లో 30శాతం నిధులు కేటాయించాలని వారు అన్నారు.

## 'ఐతమ్' విద్యార్థుల 'ఐడియా'కు కేంద్ర ఎంఎస్ఎంఈ ఆమోదం

విశాలాంధ్ర - టెక్కలి : ఆరుగాలం కష్టించి పనిచేసే అన్నదాతల వ్యవసాయ ఉత్పత్తుల వ్యయం, శ్రమ, సమయం ఆదా చేసేందుకు తమ వంతుగా సాంకేతిక సహాయం అంది ంచేందుకు టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఈసిఈ విద్యార్థులు దృడసంకల్పం చేశారు. రైతులు ఏటా పండిస్తున్న పైరు పంటల మధ్యలో ఉన్న కలుపు మొక్కలను సోలార్ సహాయంతో ఆటోమేటిక్‌గా తొలగిం చేందుకు ఒక చిన్న యంత్రాన్ని రూపొందించాలని ఐతమ్ ఈసిఈ విభాగంలో తృతీయ ఏడాది చదువుతున్న ఎస్.రాంభరద్వాజ్, కె. సాయి లిఖిత నాయుడు, బి. మురళీ కృష్ణ, జి. రోహిత్ కుమార్ మదిలో ఒక ఐడియా మెరిసింది. వీరి ఆలోచనకు ఐతమ్ ప్రొఫెసర్లు డాక్టర్ జి.సతీష్‌కుమార్‌కు ఈసీఈ, జి.అశోక్ ఈఈఈ, డాక్టర్ డి.విష్ణుమూర్తిలు ఒక రూపం కల్పిస్తూ ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు సూచన మేరకు కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉన్న మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ (ఎంఎస్ఎంఈ) సంస్థకు ఐతమ్ ఐడియా ఇంకుబేషన్ సెంటర్ మరియు ఎంఎస్ఎంఈ సెల్ ద్వారా పంపారు. 2022-2023 ఏడాదికి జాతీయ స్థాయిలో పలు విద్యాసంస్థల నుండి వేల సంఖ్యలో పలు ఐడియాలు ఎంఎస్ఎంఈకి చేరగా వాటిలో 276 ఉత్తమ ఆలోచనలను ఎంపికచేయగా అందులో ఐతమ్ విద్యార్థుల ఐడియాకు ఎంఎస్ఎంఈ ఆమోదం తెలుపుతూ సోలార్ సహాయంతో యంత్రాన్ని రూపొందిం చుటకు రూ. 12 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులను జారీ చేసినట్టు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు ఒక ప్రకనలో తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరావు విద్యా ర్థులను, మెంటార్లను అభినందిస్తూ సమాజానికి ప్రధానంగా రైతాంగానికి ఉపయోగ పడే ఇటు వంటి మరిన్ని ప్రాజెక్టులను విద్యార్థులు తయారు చేయాలని యాజమాన్యం అటువంటి వారికి పూర్తి సహాయ సహకారాలు అంది స్తుందని చెప్పారు. ఐతమ్ విద్యార్థులు ప్రాజెక్టును ప్రోత్సహిస్తూ రూ. 12 లక్షలు మంజూరు చేసిన ఎంఎస్ఎంఈ న్యూఢిల్లీకి డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరా వు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఎంఎస్ఎంఈ సమన్వయ కర్త డాక్టర్ డి.విష్ణుమూర్తిలు కృతజ్ఞతలు తెలిపారు.